



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
సోమవారం 06 - 01 - 2024

# అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతిలో వైఎస్ఆర్‌సీపీ నేతలు

అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
నేటి తరం రాజకీయ నాయకులకు అనంత వెంకటరెడ్డి స్ఫూర్తి ప్రదాత అని ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నేతలు తెలిపారు. ఆదివారం అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా ప్రజాప్రతినిధులు, వైసీపీ, కాంగ్రెస్ పార్టీ నేతలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఆ తర్వాత బుక్కరాయ-సముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి తనయుడు, వైసీపీ అనంతపురము జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు విశ్వేశ్వరరెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, మాజీ ఎంపీలు తలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అహుడా మాజీ చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్‌గౌడ్, రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న తదితరులు మాట్లాడారు. ప్రజల కష్టాలు, రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంతవెంకటరెడ్డి ▪చూపిన చొరవ, చేసిన కృషి మరువలేనిదన్నారు. అనంత వెంకటరెడ్డి ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా అనంత వెంకటరెడ్డి పని చేశారని.. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా ఉన్నారని గుర్తు చేశారు. జిల్లాలో కరువు నివారణ కోసం డీపీఏపీ పథకంను తీసుకొచ్చారని తెలిపారు. రాజకీయాల్లో వివాద రహితుడిగా ఉండడం చాలా అరుదని, కానీ అలాంటి ఘనతను అనంత వెంకటరెడ్డి సొంతం చేసుకున్నారన్నారు. ఈతరం రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయులని అన్నారు. హంద్రీనీవా తీసుకురావడానికి కృషి చేశారని, అందుకే వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం కాగానే హంద్రీనీవాకు అనంత



వెంకటరెడ్డి పేరును పెట్టారని గుర్తు చేశారు. అనంత వెంకటరెడ్డి నిరాడంబర జీవితం గడిపారని అన్నారు. ఫ్యాక్షన్ భయంకరంగా ఉన్న రోజుల్లో కూడా వాటి జోలికి వెళ్లకుండా, ప్రోత్సహించకుండా శాంతిభద్రతలకు సహకరిస్తూ రాజకీయాలు చేశారన్నారు. జిల్లాకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ గుర్తుంటాయని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రాంత ప్రయోజనాల కోసం అనంత వెంకటరెడ్డి పాటుపడ్డారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉద్యమాలను పరిచయం చేసిన వారిలో అనంత వెంకటరెడ్డి కూడా ఒకరని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో నీతినిజాయతీకి తన తండ్రి అనంత వెంకటరెడ్డి కట్టుబడి ఉన్నారని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. గాంధేయవాదంతో ముందుకెళ్లారని, ఆయన బాటలోనే తానూ నడుస్తున్నానని చెప్పారు. నీతి, నిజాయతీతో ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగితే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతామన్నారు. తన తండ్రి స్ఫూర్తితో, ఆయన ఆశయాల సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు

## సమాజాన్ని మార్చే ఆయుధం చదువొక్కటే
## ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష





ఉరవకొండ, జనవరి 5 (అనంత ప్రభ)
సమాజాన్ని మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉందని యూటీఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకులు పేర్కొన్నారు. పదవ తరగతి పరీక్షల్లో ఎలాంటి మానసిక భక్తులకు గురికావద్దని పిలుపునిచ్చారు.
ఎస్.కె ఉన్నత పాఠశాల పట్టణంలో అన్ని ప్రవేట్, గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులకుఆదివారం ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహించారు.
ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజ్ఞ వికాసం పరీక్ష పత్రాలనుయూ టీ యఫ్, యస్ యఫ్ ఐ ఆధ్వర్యంలో సంయుక్త%శీ% గా నాయకులు విడుదల చేశారు.
ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఆడిటింగ్ నెంబర్ రాజశేఖర్, యూటీఎఫ్ ఉరుకొండ మండల అధ్యక్షుడు ఉమాపతి, ఉరవకొండ ట్రెజనల్ బండయ్య, ఇస్లాం భాష మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలు అంటేనే భయాందోళనకు గురవుతూ, చదువును మధ్యలోనే నిలిపివేసే పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఇటువంటి నేపథ్యంలో విద్యార్థులకు కావలసింది, నైపుణ్యత శిక్షణలని అన్నారు. సమాజాన్ని మార్చగలసత్తా చదువుకు మాత్రమే ఉందన్నారు. పదోవ తరగతి చదువుతున్న విద్యార్దిని విద్యార్దులకు రాబోయే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రజ్ఞ వికాస పరీక్ష దోహదపడుతుందని,ఆశా భావం వ్యక్తం చేసారు
అనంతరం యుటిఎఫ్ వజ్రకరూర్ సీనియర్ నాయకులు వేణు అధ్యక్షుల, మాట్లాడుతూ పరీక్షల్లో ఎటువంటి భయాందోళనకు గురికాకుండా ఏక దృష్టితో మంచి ఉతీర్ణత సాధించాలని, ఉన్నత సా-ధయికి ఎదగాలని, నేటి మారుతున్న విద్యారంగంతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు పాలక ప్రభుత్వాలు చేపడుతున్నాయని అటువంటి భ్రమలకు లోబడకుండా, శాస్త్రీయ విద్యతో మెలగాలని అన్నారు.
అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సిద్దు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థుల, విద్యారంగ సమస్యలతో పాటు విద్యార్థుల నైపుణ్యతను పెంచి, భవిష్యత్తు ఉన్నత చదువులకు ప్రోత్సహించేటట్లుగా వికాసం పరీక్షలు నిర్వహిస్తుందన్నారు.
ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు సోము, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు నందు,హరుణ్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## రూపా నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ మాలాధారణ

ఉరవకొండ, జనవరి 5 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం రూపా నాయక్ తండాలో సేవాలాల్ మహారాజ్ మాల ధారణ కార్యక్రమం జరిగింది.
బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ కాలజ్ఞాన తత్వాన్ని బోధనలను ప్రవచనాలను నేటి యువతరం విశ్వవ్యాపితం చేయాలని బంజారా సంఘం జాతీయ నేత సేవాగడ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు ఎస్.కె కేశవ నాయక్ పిలుపు నిచ్చారు. ఆదివారం వజ్రకరూరు మండలం రూపా నాయక్ తండా గ్రామములోని గురునానక్ సమాసంగ్ మహారాజ్ ఆలయంలో ఉదయం సేవాలాల్ మహారాజ్ మాలాధారణ కార్యక్రమం జరిగింది, ఈ సందర్భంగా ఉదయం దేవాలయాన్ని శుభ్రం చేసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా బంజారా సంఘం నేత మాట్లాడుతూ సమాజంలో అశాంతి అధర్మం నెలకొని ఉన్న తరుణంలో సేవాలాల్ మహారాజ్ తన ధర్మ బోధనల ద్వారా జాతిని జాగృతి పరిచి భారత దేశవ్యాప్తంగా సేవాలాల్ బంజారాలను ఏకం చేశారు.
నేటి యువతరం నాగరిక ప్రపంచంలో మానవ మనుగడ ఉనికి బంజారా సంస్కృతి సాంప్రదాయాలు పరిరక్షణకు విస్తృతంగా ప్రచారం నిర్వహించి మత్తుకి మాంసానికి దూరంగా ఉంటూ ఐక్యంగా ఐకమత్యమై విద్యావంతులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని హితవు పలికారు ఈ సందర్భంగా సాయిబాబా మందిర



అర్చకులు, సత్యనారాయణ స్వామి గ్రామానికి చెందిన పశు వైద్య శాఖ సహాయకులు ఎస్ బద్రు నాయక్ కు సేవాలాల్ మాలాధారణ చేశారు
ఈ సందర్భంగా సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ బంజారాల సంస్కృతి సాంప్రదాయాలు ఆదర్శనీయంగా ఉన్నాయని ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా ఉంటూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో బంజారా సంఘం నేతలు ఎస్.కె దాసు నాయక్ నంగరేర్ నాయక్ ఎస్ కే సుబ్రహ్మణ్యం నాయక్ వి నరసన్న నాయక్ ఆర్ నారాయణ నాయక్ ఆర్ భాను నాయక్ ధర్మానాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్ట్స్ కళాశాలలో విద్యావంతుల వేదిక" మహాసభలు

అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
ఈరోజు గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజీ నందు విద్యావంతుల వేదిక" మహాసభలు నిర్వహించడం జరుగుతుంది. ఈ మహాసభకు ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏ ఐ ఎస్. ఏ ) రాష్ట్ర అధ్యక్షులు వేమన అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ ఏళ్ల తరబడి రాయలసీమ ప్రాంతంలో కరువు కాటకాలకు, వలసలకు బలి అవుతున్న పాలకులు మాత్రం ఏనాడు కూడా రాయలసీమలో కరువును మరియు వలసలను అరికట్టడంలో సంపూర్ణ ప్రయత్నం చేయడం లేదు ముఖ్యంగా రాజకీయ నాయకులు ఎన్నికల సమయంలో కోట్ల రూ-పాయలు వెచ్చించి గెలిచి ఈ ప్రాంత అభివృద్ధిపై కనీస మాట్లాడని నాయకులు ఉండడం చాలా బాధాకరం ఎందుకంటే వందల సంవత్సరాల నుంచి రాయలసీమ ప్రాంతం కనీస అభివృద్ధికి నోచుకోవడం లేదు ఈరోజుకి రాయలసీమ జిల్లాలలో వందల గ్రామాలలో ప్రజలు ఇతర ప్రాంతాలకు బతకలేక వలసిన పోవడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ ప్రాంతంలో అనేక ప్రాజెక్టు పనుల్లో నిర్లక్ష్యం వాయిస్తూ ప్రజలకు వ్యవసాయ త్రాగునీరు అవసరాలు తీర్చుకోవడానికి నీళ్లను ఇవ్వడంలో సంవత్సరాల తరబడి రాజకీయ




ప్రజా ప్రతినిధులు మాటల చెపుతున్నారే కానీ పనులు మాత్రం కావడం లేదు, ఈ ప్రాంతంలో విద్య వైద్యం నానాటికి నిర్వీరమైపోతుంటే ఒకపక్క నిరుద్యోగిత సంవత్సరానికి పెరుగుతూ పోతూ కుటుంబాలకి నిరుద్యోగులు భారం అవుతున్నారు.
వీటన్నిటిని నిలబెట్టుకోవాలంటే రాయలసీమ ప్రాంతంలో అన్ని ప్రాంతాల నిరుద్యోగులకు సరైన అవకాశాలు కల్పించి స్థానికంగా ఉద్యోగ కల్పనను సృష్టించి ప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసినప్పుడు ఈ ప్రాంతం కరువు కాటకాల నుండి బయట పడుతుంది అని పేర్కొనడం జరిగింది.

## ఈనెల 6వ తేదీన సింగనమలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
ఈనెల 06వ తేదీన సింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి సింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 06వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. సింగనమల



నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజ కార్యక్రమాలు

ఆత్మకూరు, జనవరి 5 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ఆదివారం విశిష్టమైన దినం కావడంతో స్వామివారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి బి .బాబు ప్రత్యేక పూజలు ఈ సందర్భంగా స్వామివారికి పుష్య మాస శుద్ధ షష్ఠి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహ-ారతి, కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది మరియు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవము నిర్వహించడమైనది. స్వామివారి అభిషేకలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థ



ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బి బాబు, ఆలయ ఆనంద్, ఆలయ అర్చకులు స్వామివారికి భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం నిర్వహించారు.

## అనంత వెంకటరెడ్డి 25వ వర్ధంతిలో పాల్గొన్న శ్రీమతి బోయ గిరిజమ్మ

అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
ఈనెల 06వ తేదీన సింగనమలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. సింగనమల నియోజకవర్గానికి సంబంధించి సింగనమల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఈనెల 06వ తేదీన సోమవారం ఉదయం 9 గంటల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని, ప్రజల నుంచి



అర్జీలను స్వీకరించడం జరుగుతుందన్నారు. సింగనమల నియోజకవర్గ ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలో ఇక్కడ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఈ కార్యక్రమం నిర్వహించడం లేదు.

AP 4PG 06 12 2025 MONDAY qxp_Layout 1 05-01-2025 10:05 PM Page 2



## ద్వారకా తిరుమలరావు ఏపీ డీజీపీని కలిసిన మచ్చా రామలింగారెడ్డి



అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
అనంతపురం ఆంధ్రప్రదేశ్ పోలీస్ బాస్ ద్వారకా తిరుమలరావు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఏ పి. డబ్ల్యు జె. యు రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ చైర్మన్ ఏపీ స్పోర్ట్స్ డెవలప్మెంట్ ట్రస్ట్ కలిశారు. విజయవాడలోని డిజిపి ద్వారకా తిరుమలరావు క్యాంప్ కార్యాలయం నందు మచ్చా రామలింగారెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిజిపి ద్వారకా తిరుమలరావుని మచ్చా రామలింగారెడ్డి కోరారు

## గుమ్మనూరు ఈశ్వర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన అనుంపల్లి తెదేపా నాయకులు



పామిడి, జనవరి 5 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు పామిడి ఇంచార్జ్ యువ నాయకుడు గుమ్మనూరు ఈశ్వర్ స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందినటువంటి తెదేపా నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కొరకు క్షేత్రస్థాయిలో సైనికులుగా పనిచేస్తున్నామని తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అను%శ్రీ%పల్లి గ్రామంలో పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు చేస్తున్నామని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాయన మహేష్, ఆవుల శివ, ఆవుల ఓబిరెడ్డి, ఆవుల వెంకటేష్, భాస్కర్ యాదవ్, సత్యనారాయణ రెడ్డి, విశ్వనాథ్, విజయ్, పాల్తూరు శీను, జయన్న, ఎర్రి స్వామి,నాగేంద్ర,మహేష్ పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ



ఆత్మకూరు, జనవరి 5 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల వ్యాప్తంగా శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆదేశాల మేరకు మండల రైతులకు వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆదివారం రోజున వడ్డీపల్లి సబ్ స్టేషన్ నందు మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు నాయకులు తలుపూరు విశ్వనాథరెడ్డి, మదిగుబ్బ లక్ష్మీనారాయణ, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, వాల్మీకి సాధికార కమిటీ అధ్యక్షులు కందుల గుజ్జుల ఓబుళపతి, హాజరై మండలంలోని వివిధ గ్రామాల రైతులకు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పంపిణీ చేయడం జరిగింది. ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న రైతుల కోరిక నెరవేరిందని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వ హయాంలో ట్రాన్స్ఫార్మర్ల కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నామని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు చాలా సంతోషంగా ఉన్నారని లోవోల్టేజ్ సమస్యలు లేకుండా మండలానికి రెండు విద్యుత్ స్టేషన్లను కూడా మంజూరు చేయడం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని రైతులు సంతోషాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయం పునరుద్ధరణకు ఆలయాన్ని సందర్శించిన ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ స్థపతి



ఆత్మకూరు, జనవరి 5 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ పునరుద్ధరణకు రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ ఆకాంక్ష మేరకు దేవదాయ శాఖ కమీషనర్ శ్రీయుత సత్యనారాయణ ఆదేశాల మేరకు శనివారం రోజున ఆంధ్రప్రదేశ్ దేవదాయ శాఖ స్థపతి అయిన పరమేశ్వరప్ప పంపనూరు దేవస్థానంను సందర్శించి ఆగమ శాస్త్ర ప్రకారము దేవాలయం పునరుద్దరణకు గాను సుమారు 15 కోట్ల వ్యయం అంచనాతో ప్రతిపాదనలు మరియు ప్లాన్లు మరియు ప్రణాళికలు సిద్ధం చేయుటకు దేవాలయాన్ని సందర్శిండమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి, దేవాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస ప్రసాద్,అసిస్టెంట్ స్థపతి సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ ఇంజనీర్ హరిత ఆలయ అర్చకులు, పంపనూరు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేడు పెద్దపప్పూరు లో పర్యటించనున్న ఎస్సీ వర్గీకరణ పై ఏకసభ్య కమిషన్




అనంతపురం, జనవరి 5 (అనంత ప్రభ)
06/01/2025 తేదీన అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజవర్గం పెద్దపప్పూరు మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మినీ కళ్యాణ మండపంలో మన్యశ్రీ మం ద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ నిశ్రా కమిషన్ రాష్ట్ర పర్యటనలో భాగంగా వినతి పత్రాలు స్వీకరించడానికిత్వరలో అనంతపురం జిల్లా వచ్చుచున్న సందర్భంగా ఎస్సీ వర్గీకరణకు 30 సంవత్సరాలుగా మద్దతు చెరుపుతున్న అన్ని కుల సంఘాలు రాజకీయ పార్టీలుమద్దతు తెలుపుతున్న వారి అందరూ కలిపి రౌండ్ టేబుల్ సమావేశం ఉదయం 11 గంటలకు ఏర్పాటు చేయడమైనది

## మోపిడిలో పారిశుద్ధ్య చర్యలు. స్పందించిన సర్పంచు సిద్దప్ప




ఉరవకొండ, జనవరి 5 (అనంత ప్రభ)
గ్రామ పంచాయితీ పరిధి లో ఆదివారం పారిశుద్ధ్య పనులను గ్రామ సర్పంచు సిద్దప్ప చేపట్టారు.వివిధ కాలనీల్లో మురుగు నీరు యాథేచ్ఛగా ప్రవహిస్తోంది. కాలనీ వాసులు సర్పంచు దృష్టి కి తెచ్చారు. దీనితో స్పందించిన సర్పంచ్ సిద్దప్ప ట్రాక్టర్ల తో గరసు మట్టిని తరలించారు. పారిశుద్య చర్యలు తీసుకొన్న సర్పంచ్ సిద్దప్పకు కృతజ్ఞతలు తెలిపారు.







## వట్టివేరుతో.. అందాన్ని మెరిపించేయండి..!



వట్టి వేరు... సకల సుగుణాలకూ పెట్టింది పేరు. పురాతన కాలం నుంచి సంప్రదయా ఔషధాలలో వట్టివేరును వాడతారు. వెట్టివేరులో ఐరన్, మాంగనీస్, విటమిన్ బి6 వంటి ఇతర ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వేసవి తాపాన్ని తట్టుకోవడానికి, చాలా మంది వట్టివేరు షర్బత్ తాగుతూ ఉంటారు. దీనిలోని ఔషధ గుణాలు శరీరంలో విష వ్యర్థాలను, సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. వేట్టివేరు రక్తప్రసరణను పెంచి, బీపీని తగ్గిస్తుంది. వట్టివేరు కేవలం ఆరోగ్య ప్రయోజనాలనే కాదు.. సౌందర్య ప్రయోజనాలను అందిస్తుంది. వట్టివేరులో శీతలీకరణ లక్షణాలు ఉంటాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మొటిమలు, అలెర్జీల నుంచి ఉపశమని ఇస్తాయి. వట్టివేరు వల్ల చర్మానికి ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో.. ఈ స్టోరీలో చూద్దాం.
వట్టివేరులో క్యూసిమోల్, వెటివెరోల్స్, ఐసోప్రొపెనిల్, ఫ్లేవనాయిడ్లు, ఫినాల్స్, ఫైటోకెమికల్స్ ఉంటాయి. దీనిలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. దీనిలో చర్మాన్ని పునరుజ్జీవింపజేసే లక్షణాలు కూడా ఉంటాయి.

చర్మాన్ని మెరిపిస్తుంది..

ఆయుర్వేదంలో చర్మాన్ని ప్రకాశవంతం చేసే మూలికగా.. వట్టివేరును వర్గీకరించారు. వట్టివేరులోని ఫైటోకెమికల్స్‌కు మెలనోజెనిసిస్‌ను అణిచివేసే సామర్థ్యం ఉంది. మీ స్కిన్ కేర్ రొటీన్‌లో వట్టివేరు, వట్టివేరు నూనె ఉపయోగిస్తే.. డార్క్ స్పాట్స్, మొటిమల మచ్చలు, టాన్ తొలగుతుంది. స్కిన్ టోన్ గణనీయంగా పెరుగుతుంది.

జిడ్డు చర్మం ఉంటే..

హార్మోన్ల అసమతుల్యత సేబాషియస్ గ్రంధుల హైపర్యాక్టివిటీకి, సెబమ్ అధికంగా ఉత్పత్తి కావడానికి కారణం అవుతుంది. దీని వల్ల చర్మం జిడ్డుగా మారి, మొటిమల సమస్యకు దారితీస్తుంది. మీరు జిడ్డు చర్మంతో ఇబ్బంది పడుతుంటే.. వట్టివేరు అద్భుతంగా సహాయపడుతుంది. మీ స్కిన్ కేర్‌లో వట్టివేరు పొడిని యాడ్ చేసుకుంటే.. చర్మ స్రావాలు నియంత్రణలో ఉంటాయి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా మారుస్తుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.

చర్మ ఇన్ఫెక్షన్లకు చెక్..

స్కిన్ ఇన్ఫెక్షన్లకు చికిత్స చేయడానికి వట్టివేరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇది బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లను నయం చేస్తుంది. దీనిలోని యాంటీబ్యాక్టీరియల్, యాంటీమైక్రోబయల్ గుణాలు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో పోరాడతాయి. గాయాలు తగిలినప్పుడు.. త్వరగా నయం చేస్తుంది. ప్యూరెంట్ పుండ్లు చికిత్సలో దీన్ని ఉపయోగిస్తారు.

మొటిమలకు చెక్..

వట్టివేరు మొటిమలను తగ్గించడానికి సహాయపడుతుంది. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు రంధ్రాలలో బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. సెబమ్ స్రావాన్ని నియంత్రించి, మొటిమలను నివారిస్తాయి. మీ బ్యూటీ ప్యాక్స్‌లో వట్టివేరు పొడి యాడ్ చేసుకుంటే మంచి రిజల్ట్ ఉంటాయి.

## పచ్చి మామిడి తింటే గుండెకి మంచిదా..

మామిడిపండ్ల సీజన్ వచ్చేసింది. అందరూ వీటిని హ్యాపీగా తింటూ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే, కాయల్ని తినడం కూడా చాలా బెనిఫిట్స్ ఉంటాయ్. పచ్చిమామిడి కాయల్లో పోషకాలు, విటమిన్లు, ఖనిజాలు, డైటరీ ఫైబర్, కెరోటినాయిడ్స్ ఉంటాయి. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి మంచివి.



జీర్ణక్రియ..

పచ్చి మామిడి, వివిధ జీర్ణ ఎంజైమ్స్ స్రవించడానికి ప్రేగులను ప్రేరేపిస్తుంది. దీనిని తినడం వల్ల అసిడిటీ, అజీర్ణం, మలబద్ధకం, మార్నింగ్ సిక్‌నెస్ వంటి జీర్ణ సమస్యల్ని దూరం చేస్తుంది. వీటిని తినడం వల్ల వడదెబ్బ నుంచి కాపాడుకోవచ్చు. దీనిని తీసుకోవడం వల్ల హైడ్రేషన్ కూడా అందుతుంది.

ఏయే విటమిన్స్..

పచ్చి మామిడిలో విటమిన్ ఎ, సి, ఇలు పుష్కలంగా ఉంటాయి. ఇవన్నీ కూడా ఇమ్యూనిటీని పెంచుతుంది. చిగుళ్ళ సమస్యల్ని దూరం చేస్తాయి. అంతేనా, వీటిని తీసుకోవడం వల్ల తెల్ల రక్తకణాలు పెరిగి వ్యాధులతో పోరాడే బలాన్నిస్తుంది.



గుండెకి చాలా మంచిది..

పచ్చి మామిడి పండ్లలో మాంగిఫెరిన్ కంటెంట్, ట్రైగ్లిజరైడ్స్, కొలెస్ట్రాల్ స్థాయిలు, ఫ్యాటీ యాసిడ్ స్థాయిలను బ్యాలెన్స్ చేస్తుంది. దీంతో గుండె జబ్బుల ముప్పు తగ్గుతుంది. మామిడి పండ్లలో మెగ్నీషియం, పొటాషియం కూడా ఉన్నాయి. అందుకే వీటిని తినడం వల్ల గుండె ఆరోగ్యం బాగుంటుంది.

చర్మం, జుట్టుకి మంచిది..

నిజానికి మామిడిలో కొల్లాజెన్ శాతం ఉంటుంది. ఇది చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. అంతే కాదు. దీనిని తీసుకోవడం వల్ల జుట్టు సమస్యలు దూరమై ఆరోగ్యంగా పెరుగుతుంది.

ఇమ్యూనిటీ..

పచ్చి మామిడిలో ఇమ్యూనిటీ పెంచే గుణాలు ఉంటాయి. ఇవి మనల్ని జబ్బుల నుంచి కాపాడతాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం.. ఓ కప్పు పచ్చి మామిడి రసంలో విటమిన్ ఎ , విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచివి.

## వేసవిలో ఈ జ్యూస్ తాగితే ఒంట్లో వేడి పోయి.. రీఫ్రెష్ అవుతుంది..!



ఆధ్యాత్మికంగానూ, ఔషధగుణాలపరంగానూ మారేడు వృక్షానికి ఎంతో ప్రత్యేకత ఉంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, ఆకులు, పువ్వులు ఇలా అన్నీ ఔషధాల్లో ఉపయోగపడేవే. వేసవి కాలంలో మనం మారేడు కాయల గురించి ప్రత్యేకకంగా చెప్పుకోవాలి. మారేడు కాయను ఇండియన్ క్విన్స్, గోల్డెన్ యాపిల్, స్టోన్ యాపిల్, వుడ్ యాపిల్ అని కూడా పిలుస్తారు. ఈ పండ్లను జామ్స్, జెల్లీలు, శీతలపానీయాలు, జ్యూస్, షర్బత్ తయారు చేసుకుంటూ ఉంటారు. వేసవికాలంలో మారేడు పండ్లు తినడం, జ్యూస్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి.. ఆయుర్వేద నిపుణుడు డాక్టర్ అబ్రార్ ముల్తానీ మనకు వివరించారు.

ఈ పోషకాలు ఉంటాయి..

మారేడు పండు పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. దీనిలో ప్రొటీన్లు, ఫైబర్, కాల్షియం, పొటాషియం, ఐరన్ విటమిన్ ఏ, సి, బి1, బి2 వంటి పోషకాలు ఉంటాయి.
బెస్ట్ సమ్మర్ డ్రింక్..

మారేడు జ్యూస్ సమ్మర్ బెస్ట్ డ్రింక్ అని డాక్టర్ అబ్రార్ అన్నారు. ఇది శరీరానికి చల్లదనంతోపాటు ఫ్రెష్‌నెస్ ఇస్తుంది. వేసవిలో ఈ పండు రసం తాగితే చాలా మంచిది. ఈ జ్యూస్ తాగితే.. ఒంట్లో వేడి పోవడంతో పాటు తక్షణశక్తి వస్తుంది. ఇది ఎండ వాతావరణానికి టానిక్‌గా పని చేస్తుంది.

జీర్ణక్రియకు మేలు చేస్తుంది..


మా రేడు పండ్ల రసం ఎముకల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మారేడు పండులోని కాల్షియం ఎముకలు, దంతాలు బలంగా ఉండేలా తోడ్పడుతుంది. మారేడు పండ్ల రసం తక్షణ శక్తిని ఇస్తుంది. రక్తహీనత దూరం అవుతుంది..
రక్తహీనత దూరం అవుతుంది..

మారేడు పండ్ల రసంలో విటమిన్ %దీ%2 ఉంటుంది. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడుతుంది. రోజూ మారేడు పండ్ల జ్యూస్ తాగితే రక్తలేమి దూరం అవుతుంది.
జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..
జ్యూస్ ఇలా తయారు చేసుకోండి..

పండిన మారేడు – ఒకటి, బెల్లం – రుచికి సరిపడా, దాల్చిన చెక్కపొడి – పావు టీస్పూను, జాజికాయ పొడి – పావు టీస్పూను, చల్లటి నీళ్లు –జ్యూస్‌కు సరిపడా.
ముందుగా మారేడు పండును పగులకొట్టి లోపలి గుజ్జును వేరుచేయాలి. ఈ గుజ్జును మిక్సీ జార్‌లో వేసి సరిపడా నీళ్లు పోసి బ్లెండ్ చేయండి. దీన్ని వడపోసి సరిపడా బెల్లం వేసుకోవాలి. చివరిగా దీనిలో దాల్చిన చెక్క, జాజికాయ పొడివేసుకుని జ్యూస్ ఎంజాయ్ చేయండి.

## నా షేప్‌లతోనే షేక్ చేస్తా అంటున్న మృణాల్.. ఒకప్పుడు వణికిపోయేదట





ఒక్క నార్త్‌లోనే కాకుండా సౌతిండియన్ సినిమా దగ్గర కూడా మంచి ఫేమ్ ఉన్న హీరోయిన్స్ ఒకింత తక్కువే ఉంటారని చెప్పాలి. కెరీర్‌లో తొలుత హిందీ ఇండస్ట్రీలో పరిచయం అయ్యినప్పటికీ తెలుగులో వచ్చి సూపర్ సక్సెస్ అయ్యిన హిందీ బ్యూటీల లిస్ట్ తీస్తే ఈ మధ్యకాలంలో ఒక్క మృణాల్ ఠాకూర్ తప్ప మరో పేరు కనిపించదు. ఇలా మృణాల్ తెలుగులో అడుగు పెట్టిన మొదటి సినిమాతోనే స్టార్ అయ్యిపోయింది. తన మార్క్ ప్రెజెన్స్ అందంతో "సీతారామం"లో తెలుగు ప్రేక్షకులను అలరించింది. అయితే ఇందులో ఎంతో హెూమ్లీగా కనిపించినప్పటికీ మృణాల్ ఠాకూర్‌లో యువతని రెచ్చగొట్టే హాట్ షేడ్ కూడా ఉంది. ఆ సినిమా తర్వాత మృణాల్ ఇచ్చిన అందాల విందు కూడా అంతా ఇంతా కాదు. ఇలా మృణాల్ ఠాకూర్ తన సోషల్ మీడియాలో పెట్టె పలు హాట్ పిక్స్ ఇంటర్నెట్‌ని షేక్ చేస్తాయి.

అయితే తనపైనా బాడీ షేమింగ్ సహా పలు విమర్శలు లేకపోలేదు. మృణాల్ ఠాకూర్ స్కిన్, తన ఆకృతిపై చాలా కామెంట్స్ సోషల్ మీడియాలో గతంలో వచ్చాయి. కానీ నెమ్మదిగా దానినే మృణాల్ ప్లస్ గా మార్చేసుకుంది. మరి ఇటీవల ఆమె పాల్గొన్న పాడ్ కాస్ట్ నుంచి తన ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఇపుడు వైరల్ అవుతున్నాయి. తాను బ్యూటీ స్టాండర్డ్స్‌ని మారుస్తానని స్ట్రాంగ్‌గా చెబుతుంది.

అదెలా అంటే నా బాడీ కర్వ్ తోనే మారుస్తా అని చెబుతుంది. గతంలో నా బాడీ విషయంలో కొన్ని రకాల డ్రెస్‌లు వేసుకోవాలి అంటే చాలా భయపడేదాన్ని కానీ ఇపుడు దానినే ప్లస్‌గా చేసుకుంటున్నాను. ప్రతీ భారతీయ మహిళ ఇండియా రోడ్స్‌పై నడిచేటప్పుడు చాలా అందంగా మంచి ఆకృతితో కనిపిస్తారు. సో అలానే తాను కూడా తన షేప్స్ తోనే బ్యూటీ స్టాండర్డ్స్ ని మారుస్తానని బలంగా చెబుతుంది.

దీనితో తన అందాల విషయంలో చేసిన కామెంట్స్ ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడమే కాకుండా తన దమ్ము చూసి తన ఫ్యాన్స్ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ ఏడాదిలో రెండు తెలుగు సినిమాలు ది ఫ్యామిలీ స్టార్‌లో హీరోయిన్‌గా కనిపించగా నెక్స్ట్ రెబల్ స్టార్ ప్రభాస్ భారీ చిత్రం కల్కి 2898 ఏడీలో చిన్న క్యామియో పాత్ర కూడా చేసింది.

ఇవి కాకుండా లేటెస్ట్‌గా యంగ్ హీరో అడివి శేష్ సరసన "డెకాయిట్"లో ఓ సీరియస్ రోల్‌లో మృణాల్ చాలా కాలం తర్వాత కనిపించబోతుంది. ఇదిలా ఉండగా తెలుగు సినిమాలు మాత్రమే కాకుండా హిందీలో కూడా పలు సినిమాలలో మృణాల్ నటిస్తోంది. అలాగే రెబల్ స్టార్ ప్రభాస్ సరసన ఓ సినిమా చేస్తుంది అన్నట్టుగా ఫిలింనగర్ టాక్ వచ్చింది కానీ అవి నిజం కాదని తేలిపోయాయి.




## బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

## రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పించింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకిపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

## బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడనుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com